# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 190 | వరంగల్ | శుక్రవారం, 17 ఏప్రిల్ 2026 | పేజీలు : 02




రైతులకు అండగా ఎర్రబెల్లి 2




## సురక్షిత ప్రయాణాలే అరైవ్ అలైవ్ లక్ష్యం

**హనుమకొండ, పాలకుర్తి వాణి:** రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (సీఐడీ), ఉమెన్ సేఫ్టీ వింగ్, యాంటీ కరప్షన్ బ్యూరో డైరెక్టర్ జనరల్, ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ డైరెక్టర్ చారు సిన్హా జిల్లాకు విచ్చేశారు. భీమారం సమీపంలోని కె ఎల్ ఎన్ ఫంక్షన్ హాలులో వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, హనుమకొండ వరంగల్ జిల్లాల కలెక్టర్లు చాహత్ బాజ్ పాయి, డాక్టర్ సత్య శారద, డిటిసి సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్, రవాణా శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా రోడ్డు భద్రతపై "అరైవ్ అలైవ్" కార్యక్రమం నిర్వహించారు.

### వైభవంగా శ్రీ సోమేశ్వర స్వామి

## మాస కళ్యాణం

పాలకుర్తి వాణి, పాలకుర్తి : జనగామ జిల్లా పాలకుర్తి శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మాస శివరాత్రి సందర్భంగా చండిక అమ్మవారి ఆలయంలో గురువారం చండికాసమేత శ్రీ సోమేశ్వర స్వామి వారికి మాస కళ్యాణం మేళతాళాలు, అర్చకుల వేద మంత్రోచ్చారణల మధ్య మహా వైభవోపేతంగా జరిగింది. భక్తులు ఈ కల్యాణోత్సవంలో పాల్గొని కనులారా తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో భాగం లక్ష్మీ ప్రసన్న ,ఆలయ ప్రధాన అర్చకులు దేవగిరి లక్ష్మన్న, అర్చకులు డివిఆర్ శర్మ, దేవగిరి అనిల్ కుమార్, మత్తగజం నాగరాజు, సూపర్డెంట్ కొత్తపల్లి వెంకటయ్య ,సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.




WANTED

విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745





# ప్రభుత్వ సంక్షేమ పథకాలు సమర్థంగా అమలు

**జనగామ, పాలకుర్తి వాణి:** 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లాలోని రఘునాథపల్లి మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల సభను ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరయ్యారు. గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ మారుజోడు రాంబాబు, గృహ నిర్మాణ పీడీ మాత్రు నాయక్, మండల ప్రత్యేక అధికారి కోదండరాములు, ఎంపిడిఓ శ్రీనివాసులు, తహసీల్దార్ రాజేష్, సర్పంచులు, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, మండల ప్రజలు పాల్గొన్నారు.



**సురక్షిత ప్రయాణానికి కంటి చూపు ప్రధానం**

**జనగామ:** 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక నేపథ్యంలో రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా అరైవ్ అలైవ్ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. జిల్లా కేంద్రంలో గ్రేయిన్ మార్కెట్ పరిధిలో యార్డు డ్రైవర్ లకు, అలాగే అన్ని రకాల వాహనాల డ్రైవర్ లకు కంటి పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేశారు.డీసీపీ రాజ మహేంద్ర నాయక్ తో కలిసి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరయ్యారు. కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి మల్లిఖార్జున రావు, స్థానిక సిఐ రెడ్డి, కౌన్సిలర్ రజని, పెద్ద సంఖ్యలో డ్రైవర్ లు, తదితరులు పాల్గొన్నారు.




# సమస్యల పరిష్కారానికి ఎడి సత్యనారాయణమూర్తి అడ్డు

## -- డి టి ఎఫ్ జనగామ జిల్లా కమిటి

**పాలకుర్తి, పాలకుర్తి వాణి:** ఎడి సత్యనారాయణమూర్తి జిల్లా విద్యాశాఖ అధికారుల ఆదేశాలకు సకాలంలో స్పందించక, తప్పుడు సమాచారం ఇస్తూ సమస్యల పరిష్కారానికి అడ్డుపడుతున్నాడని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జనగామ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం డి షరీఫ్, ఇప్ప రాంరెడ్డి ఆరోపించారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల జనగాం లో జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ.. కీర్తి శ్రీధర్ అనే ఎస్ జి టి ఉపాధ్యాయుడు జిల్లా విద్యా కార్యాలయంలో 6 సంవత్సరాలకు పైగా అక్రమంగా డిప్యూటీషన్లో కొనసాగుతున్నారన్నారు. డిప్యూటేషన్ పొడిగింపు ఉత్తర్వులు లేకుండా ఎవ్వరిని డిప్యుటేషన్లో కొనసాగించరాదని ఉన్న ప్రభుత్వ ఉత్తర్వులు అమలుకాకుండా ఎ డి సత్యనారాయణ మూర్తి జిల్లా విద్యా శాఖాధికారులకు తప్పుడు సమాచారం ఇస్తూ అతడిని పాఠశాలకు పంపించకుండా మేనేజ్ చేయడం మంచిది కాదన్నారు.

# వరంగల్ పబ్లిక్ స్కూల్ విద్యార్థుల విజయ దుందుభి



**హనుమకొండ, పాలకుర్తి వాణి:** సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (CBSE) 202526 విద్యా సంవత్సరం పదో తరగతి వార్షిక ఫలితాల్లో తమ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చారని వరంగల్ పబ్లిక్ స్కూల్ కన్వీనర్ ఈరసాని వెంకట రాంరెడ్డి, ప్రిన్సిపల్ యల్లంబట్ల గౌరికళ్యాణి, వైస్ ప్రిన్సిపల్ ఇనగంటి కవిత తెలిపారు. 134 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా అందులో 120 మంది అత్యుత్తమ స్థాయిలో ఉత్తీర్ణత పొందారని పేర్కొన్నారు. మిగతా 14 మంది ప్రథమ స్థాయిలో ఉత్తీర్ణత సాధించారన్నారు. అంపటి నాగ శ్రీచైత్ర 479 మార్కులు సాధించి స్కూల్ టాపర్ గా నిలిచిందన్నారు. అలాగే తెలుగు తెలంగాణా సబ్జెక్టులో ఎ.నాగ శ్రీచైత్ర, ఎం.ప్రహిత, ఆర్.దర్శన, ఎం.రీతిక, కె.వైష్ణవి, జి.శ్రీవైష్ణవి 100 మార్కులు, హిందీలో.. ఎం.డి. ఆయాన్ అనీసుద్దిన్, సర్గున్ సింగ్ భాటియా, ఫరిహ జైనాబ్ 94 మార్కులు, సాంఘిక శాస్త్రంలో.. ఎ. నాగశ్రీచైత్ర, కె.వైష్ణవి, K.V.N.S.S.అరుణ చంద్ర 99 మార్కులు, ఆంగ్లంలో.. జి.శ్రీప్రహాన్ రెడ్డి 99 మార్కులు, గణిత శాస్త్రంలో.. కె. వైష్ణవి 94 మార్కులు, సామాన్య శాస్త్రంలో.. ఎ.నాగ శ్రీచైత్ర 97 మార్కులు సాధించారని తెలిపారు. గత 37 సంవత్సరాలుగా 100కు 100 శాతం ఉత్తీర్ణత సాధిస్తున్నందుకు సంతోషం వ్యక్తపరుస్తూ, ఈ విద్యా సంవత్సరం అత్యంత ప్రతిభ కనబర్చిన విద్యార్థులను, ఇందుకు కృషి చేసిన గురువులను పాఠశాల కార్యదర్శి, కెప్టెన్ వొడితల లక్ష్మీకాంత రావు,vకోశాధికారి పొద్దుటూరి నారాయణ రెడ్డి, పాఠశాల యాజమాన్య కమిటీ ప్రతినిధులు, పాఠశాల మాజీ డైరెక్టర్ శ్రీరాముల ఉమారాణి , మాజీ అడిషనల్ డైరెక్టర్ గూడూరు జ్యోతి ప్రత్యేకంగా అభినందించారు.



# పార్టీ ఆవిర్భావ సభ ఏర్పాట్ల పరిశీలన

**మేడ్చల్, పాలకుర్తి వాణి:** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఈనెల 25న కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో జాగృతి మహిళా నాయకులు సభ ఏర్పాట్లను పరిశీలించారు. రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మంచాల వరలక్ష్మి ఆధ్వర్యంలో పలువురు మహిళా నాయకులు మేడ్చల్ జిల్లా మునీరాబాద్ లోని అద్వయ కన్వెన్షన్ సెంటర్ లో సభ ఏర్పాట్లపై నిర్వాహకులతో సమీక్షించారు. తెలంగాణ నలుమూలల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చే జాగృతి క్యాడర్, వాహనాల పార్కింగ్.. మహిళల కోసం ప్రత్యేక ఏర్పాట్లు, ఇతర అంశాలపై ఆరా తీశారు. పార్టీ ఆవిర్భావ సభ ఏర్పాట్లను పరిశీలించిన వారిలో జాగృతి నాయకులు పడాల మనోజా గౌడ్, మేక లలితా యాదవ్, కేఆర్ ధరణి, టి. సంధ్యారెడ్డి, బండారి లావణ్య, దేశపాక సుచిత్ర, అనుముల స్వప్న, శాంత, జె. స్వప్న ఉన్నారు.

# బస్తాల కొరతలో మొక్కజొన్న రైతన్నల ఇబ్బందులు

## రైతులకు అండగా మాజీ మంత్రి ఎర్రబెల్లి

**పాలకుర్తి, పాలకుర్తి వాణి:** పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలోని చాకలి ఐలమ్మ మార్కెట్ యార్డ్ ను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సందర్శించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని అధికారులకు ఫోన్లో తెలియజేశారు. ఎర్రబెల్లి మాట్లాడుతూ. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం రైతులకు విత్తనాలు, ఎరువులు ఇవ్వలేకపోతోందన్నారు. సకాలంలో రైతుబంధు ఇవ్వకపోగా.. కనీసం పండిన పంటను మద్దతు ధరకు కొనే పరిస్థితిలో కూడా లేదు. ఇది ముమ్మాటికీ రైతు వ్యతిరేక ప్రభుత్వమని వాపోయారు.



# రోడ్లపై మక్కలు, వరిధాన్యం ఆరబోస్తే చర్యలు : ఎస్సై

**పాలకుర్తి, పాలకుర్తి వాణి:** జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని ప్రధాన రహదారిలో రోడ్లపై ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా వరి ధాన్యం, మొక్కజొన్నలను ఆరబెట్టడం సరికాదని ఎస్ఐ పవన్ కుమార్ హెచ్చరించారు. గురువారం ఆయన పలువురు రైతులకు నోటీసులు అందజేశారు. రోడ్లపై ఆరబెట్టకూడదని, ద్విచక్ర వాహనాలకు,కార్లకు యాక్సిడెంట్ జరుగుతున్నాయని సూచించారు. ధాన్యం ఆరబెట్టి క్రమంలో జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.



Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341